జాతీయ తెలుగు దినపత్రిక



# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజలకోసం

## కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

మంగళవారం 01-7-2025 పేజీలు : 8

కరీంనగర్,

అధికారంలోకి వచ్చి 18 నెలు గడవడంతో కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించింది. ఆ పార్టీ నాయకత్వం ఇటీవలే రాష్ట్ర కమిటీకి ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను నియమించింది. ఆయా పదవుల్లో ఉన్నవారికి వివిధ పార్లమెంట్ నియోజకవర్గాల సంస్థాగత ఇన్‌చార్జిలు, వివిధ విభాగాల ఇన్‌చార్జి బాధ్యతలను అప్పగించింది. పీసీసీలో జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నవారికి వేరే జిల్లాల్లో ఇన్‌చార్జి బాధ్యతలు లభించగా, ఇతర జిల్లాలకు చెందినవారిని కరీంనగర్, పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిలుగా నియమించారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, వరంగల్ ఈస్ట్ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డిని నియమించారు. ఆయనతోపాటు ప్రధాన కార్యదర్శులు మహ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, ఆడెం రాజ్ దేశ్‌పతి కూడా ఈ పార్లమెంట్ నియోజకవర్గ సంస్థాగత కార్యక్రమాలను పర్యవేక్షిస్తారు. పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా గాలి అనిల్ కుమార్, అతనితోపాటు ప్రధాన కార్యదర్శులు మల్లాడి రాంరెడ్డి, కాశిపాక రాజేశ్, రహ్మత్ హుస్సేన్‌ను నియమించారు. వీరిలో కాశిపాక రాజేశ్, రహ్మత్ హుస్సేన్‌కు కరీంనగర్ జిల్లాకు చెందినవారు.



# సంస్థాగత నిర్మాణంపై కాంగ్రెస్ దృష్టి

- పార్లమెంట్ నియోజకవర్గాలకు ఇన్‌చార్జిల నియామకం - జిల్లా నేతలకు కమిటీల్లో చోటు

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్

ధర్మారం మండలంలోని నంది మేడారం

ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ -30: అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని నంది మేడారం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.

వివరాలు 3లో...



# కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు

- పార్టీ కండువా కప్పి

పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి బ్రదర్స్

వివరాలు 8లో...

# రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించండి

**-పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు**



**సుల్తానాబాద్ జూన్ 30 (ప్రజా జ్యోతి):** సుల్తానాబాద్ మండలంలోని ఐతరాజ్ పల్లి లో రూ.57 లక్షల నిధులతో, భూపతిపూర్ లో రూ.33 లక్షల నిధులతో, గొల్లపల్లి లో రూ.48 లక్షల నిధులతో, నారాయణరావుపల్లి లో రూ.15 లక్షల నిధులతో, సాంబయ్య పల్లి గ్రామంలో రూ.15లక్షల నిధులతో చేపట్టిన పలు సిసి రోడ్లకు సోమవారం శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరీ కి సంబంధించి లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేసి ముగ్గులు పోసిన పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో పేద, మధ్యతరగతి ప్రజల సంక్షేమం పూర్తిగా విస్మరించారని అన్నారు. ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకోవడం వల్లే ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇతరత్రా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్టు చెప్పారు.అలాగే,ఆరు గ్యారెంటీ ల అమలుతోపాటు రైతులకు రుణమాఫీ, సన్న బియ్యం పంపిణీ, సన్నవడ్లకు బోనస్, ఇసుక ఫ్రీ, కటింగులు లేకుండా వడ్ల కొనుగోలు వంటి ఎన్నో సేవలను అందిస్తున్నట్టు చెప్పారు. అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. నియోజకవర్గ ప్రజలు తన పనితీరును, ప్రభుత్వ పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. రాబోయే మూడున్నర సంవత్సరాల కాలంలో మరిన్ని అభివృద్ధి, సంక్షేమ పథకాలను ముందుకు తీసుకు వెళ్లేందుకు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సర్పంచులు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలు, ఎంపీపీలు ఇతరత్రా స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులుగా అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన వారు ఉండాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దివ్యదర్శన రావు , హౌసింగ్ ఏఈ, డిప్యూటీ తాసిల్దార్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు,మండల పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్, దానాయక్ దామోదర్ రావు, పన్నాల రాములు, కళ్లెపెల్లి జానీ,తీర్మాల్ రావు, వెంకటరమణ రావు,గుజ్జేటి వెంకన్న, బండారి రమేష్, ఎర్రం రాజిరెడ్డి,నాయిని రాజిరెడ్డి, రాజిరెడ్డి, పోచంపల్లి రాజు, రమేష్ బక్కయ్య, శ్రీనివాస్ రెడ్డి,శంకర్, శ్రవణ్ రాజిరెడ్డి,చిన్నయ్య అరవైరిక, మరియు ఎంపీడీవో, పలువురు అధికారులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 'పది 'లో ప్రతిభ చూపిన విద్యార్థుల కు నగదు పురస్కారం




**జమ్మికుంట, జూన్30 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట జిల్లా పరిషత్ పాఠశాలలో 2025 లో 10వ తరగతి పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు 10వేల చొప్పున పూర్వ విద్యార్థులు నగదు పురస్కారం సోమవారం అందజేశారు.పూర్వ విద్యార్థులు పింగిలి వెంకట్ రెడ్డి,మార్క విజయప్రకాష్, కాటిపల్లి లింగారెడ్డి, అయితే శ్రీనివాస్, అమృత సురేష్ గత పదకొండు సంవత్సరాలుగా ఈ పాఠశాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచినటువంటి పదవ తరగతి విద్యార్థులకు ప్రతీ సంవత్సరం 10వేలు నగదు పురస్కారాన్ని అందజేస్తూ వస్తున్నారు. 2025 లో పది పరీక్ష ఫలితాలలో ప్రతిభ చూపిన మైన దీక్షిత, తౌటం అమర్, దొడ్డే అంజనీ వర్మ లకు నగదు పురస్కారాలతో పాటు సర్టిఫికెట్ ప్రధానం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులు భవిష్యత్తులో వారి చదువులకు అయ్యే ఖర్చులు తామే భరిస్తామని చక్కటి లక్ష్యాలు ఎంచుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు సమాజానికి మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు .. ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు మరియు పూర్వ విద్యార్థి అయిత శ్రీనివాస్ ప్రేరణాత్మక సందేశాన్ని అందించారు...ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన పూర్వ విద్యార్థులను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ అభినందించారు.. ఈ కార్యక్రమంలోపాఠశాలఉపాధ్యాయులు,సదానందం,శ్రీనివాస్,రాజేందర్, విజయ లక్ష్మి, శ్రీనివాస్,స్వప్న విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## గంజాయి పై ఉక్కుపాదం మోపాలి

**- రక్షణలో నిఘా పెంచాలి**

**- డిసిపి పి.కరుణాకర్**



**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు గంజాయి వ్యసనంపై ఉక్కు పాదం మోపాల్సిన బాధ్యత ప్రతి పోలీస్ అధికారిపై ఉందని పెద్దపల్లి జిల్లా డిసిపి పి.కరుణాకర్ తెలిపారు. సోమవారం ఆయన కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి, స్టేషన్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించిన డిసిపి, క్రైమ్ కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బందికి ఎలాంటి సమస్యలు ఉన్నా నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. అనంతరం స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. డిసిపి మాట్లాడుతూ యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిస కాకుండా ఉండేందుకు ప్రతి పోలీస్ అధికారుడు నిఘా పెంచాలని, గంజాయి ఎక్కడి నుంచి వస్తుందో గుర్తించి ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ముఖ్యంగా రాత్రివేళల్లో గస్తీ బలోపేతం చేసి, దొంగతనాలు, అసాంఘిక కార్యకలాపాలను అడ్డుకోవాలన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో గోదావరిఖని టూ టౌన్ సీఐ నక్క ప్రసాద్ రావు, ఎస్సై కొట్టే.ప్రసాద్, ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన చంద్రుపట్ల సునీల్ రెడ్డి



**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** బీజేపీ తెలంగాణ నూతన రాష్ట్ర అధ్యక్షుడిగా రామచంద్రరావు ఏకగ్రీవంగా ఎన్నికైన నేపథ్యంలో, ఆయనను సోమవారం హైదరాబాద్ లో పెద్దపల్లి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో బీజేపీ మరింత బలోపేతం కావడానికి రామచంద్రరావు నాయకత్వం కీలకం అవుతుందన్నారు. ఆయన నేతృత్వంలో పార్టీ రాష్ట్రంలో విజయవంతమైన దిశగా పయనిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అరుముల్ల పోచం కూడా పాల్గొని నూతన అధ్యక్షుడికి అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వం ఆర్టిజన్ విద్యుత్ కార్మికులతో చర్చలు జరిపాలి

**కార్మికుల కన్వర్షన్ డిమాండ్ ని పరిష్కరించాలి**

**లేనిచో జులై 14 ఉదయం 6 గంటల నుంచి నిరవధిక సమ్మెలో పాల్గొంటాం.**

**టివిఏసి జేసి పెద్దపెల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్ 30:** రాష్ట్ర ప్రభుత్వం, విద్యుత్ యాజమాన్యం ఆర్టిజన్ కార్మికులతో చర్చలు జరిపి ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ డిమాండ్ ని పరిష్కరించాలని టివిఏసి జేసి పెద్దపెల్లి జిల్లా కో చైర్మన్ దుర్గం విశ్వనాథ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం పెద్దపల్లి జిల్లా ఆర్టిజన్ కార్మికులు రామగుండం ట్రాన్స్కో డివిజన్ ఆఫీస్ ఆవరణలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి విశ్వనాథ్ రామగుండం డివిజన్ ముఖ్య నాయకులు ఆవుల మహేష్, కొంకటి శ్రీనివాస్ లతో కల్సి హాజరై మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 20 వేల మంది ఆర్టిజన్ కార్మికులని విద్యార్హత బట్టి కన్వర్షన్ చేయాలన్నారు, టీవీఏసి జేఏసీ ఆధ్వర్యంలో గత తొమ్మిది నెలల నుండి అనేక దఫాలుగా ప్రభుత్వానికి , యాజమాన్యానికి తమ యొక్క సమస్యలను విన్నవించుకున్నా కూడా ఎటువంటి స్పందన లేకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆర్టిజన్ కార్మికులు సమ్మెబాట పట్టారన్నారు.... ఇప్పటికైనా ప్రభుత్వం, యాజమాన్యం తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. లేనిచో జూలై 14 వ తారీకు రోజున చేసే నిరవధిక సమ్మె కు పెద్దపల్లి జిల్లా ఎన్పిడిసిఎల్ ట్రాన్స్కో జెన్కో ఆర్టిజన్ కార్మికులందరూ యూనియన్ కు అతీతంగా పాల్గొని ఆర్టిజన్ కార్మికుల కన్వర్షన్ సాధనకై ముందుకు వచ్చి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. కిరణ్ కుమార్, శ్రీనివాస్, శ్యామ్, అంజద్, కృష్ణ, శ్రీనివాస్, మధుకర్ రెడ్డి, మహేందర్, సాజిద్ పాషా, శ్రీను, మధు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**ధర్మారం మండలంలోని నంది మేడారం**

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి**





**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజా జ్యోతి), జూన్ -30:** అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని నంది మేడారం లో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, ఏసిడిపి నిధులు సరిపోని పక్షంలో నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కలెక్టరేట్ నిధుల నుంచి 3 కోట్ల కలెక్టర్ మంజూరు చేశారని అన్నారు. కోటి 30 లక్షల రూపాయలను నంది మేడారం గ్రామంలో అభివృద్ధి పనులకు కేటాయించామని అన్నారు. నంది మేడారం గ్రామంలో 261 విద్యుత్ పోల్స్ తరలింపు కోసం 26 లక్షల రూపాయలు మంజూరు చేసామని అన్నారు. 80 లక్షల రూపాయల విలువ గల అంతర్గత సిసి రోడ్లు వేసుకున్నామని, మేడారం నుంచి కట్కెనపల్లి, కోర్టు వరకు సీసీ రోడ్డు పనులు నెల రోజులలో మంజూరు చేస్తామని అన్నారు. నంది మేడారం గ్రామంలో అర్హులైన 80 మంది నిరుపేదలకు మొదటి విడత కింద ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని, ఇంకా ఎవరైనా అర్హులు ఉన్న తప్పనిసరిగా ఇండ్లు మంజూరు అవుతాయని, ఎవరు బాధపడాల్సిన అవసరం లేదని అన్నారు. స్థలం లేని నిరుపేదలకు ప్రభుత్వ ఇంటి స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేసే ఆలోచన చేస్తున్నామని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద మహిళా సంఘాల ద్వారా బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీ కు అద్దె కు పెట్టడం జరిగిందని, దీనివల్ల ప్రతి నెల 46 వేల రూపాయల ఆదాయం లభిస్తుందని అన్నారు. పేదలకు రేషన్ ద్వారా సన్న బియ్యం సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతు భరోసా, రుణమాఫీ వంటి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, మార్కెట్ కమిటీ చైర్మన్, వైస్ చైర్మన్ లింగమూర్తి, ధర్మారం తహసీల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి

**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష-ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి**

**-పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష చేసిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి), జూన్-30:-** ప్రతి పాఠశాలలో 10 సూత్రాలు పాటించాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలల హెడ్ మాస్టర్ లతో విద్య పై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి పాఠశాలలో పది సూత్రాలు పాటించాలని వాటిలో1) ప్రతి రోజు ఉపాధ్యులు మరియు విద్యార్థుల సంఖ్య ఆధారం గా ఎఫ్ ఆర్ఎస్. వేయాలి2) హెడ్మాస్టర్ లు మరియు టీచర్స్ సెలవులు రీజనబుల్ గా ఉండాలి3) ఎండిఎం ప్రతిరోజూ పర్యవేక్షించాలి4)ప్రాథమిక పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ నిర్వహించాలి5) హైస్కూల్ లో ఎల్ఐపి నిర్వహించాలి6) ప్రతి నెల 25వ తేదీన స్టాఫ్ మీటింగ్ నిర్వహించాలి7) యు డి ఐ ఎస్ డి అప్డేట్ చేయాలి 8) పేటీఎం లో 60%తల్లి తండ్రులు అటెండ్ అయ్యేటట్లు చూడాలి 9) కాంప్లెక్స్ హెడ్మాస్టర్లంతా విధిగా క్లస్టర్లు పర్యవేక్షించాలి 10) ఎఫ్ ఎల్ ఎన్ లో ఈసారి 85% టార్గెట్ రీచ్ కావాలి.ప్రస్తుత సంవత్సరం నిర్దేశించుకున్న లక్ష్యాలు తప్పనిసరిగా చేరుకోవాల్సి ఉంటుందని కలెక్టర్ తెలిపారు. పాఠశాలకు ఉపాధ్యాయులు సకాలంలో హాజరు కావాలని, సమయ పాలన పాటించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందించడమే లక్ష్యంగా పని చేయాలని, కనీసం 90 శాతం విద్యార్థులకు చదవడం, రాయడం, బేసిక్ మ్యాథ్స్ అర్థం కావాలని అన్నారు. ప్రభుత్వ సర్క్యులర్ ప్రకారం పాఠశాలలో 10 శాతం కంటే ఎక్కువ ఉపాధ్యాయులు ఒకే రోజు సెలవు తీసుకోకుండా చూడాలని అన్నారు. ఉపాధ్యాయుల హాజరు పక్కాగా పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభం లోనే లక్ష్యాలను నిర్దేశించుకొని వాటి సాధన దిశగా కృషి చేయాలని అన్నారు. రాబోయే వర్షాకాలం నేపథ్యంలో ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. వచ్చేది వర్షాకాలం కావున మధ్యాహ్న భోజనం నాణ్యత లో పరిశుభ్రంగా ఉండేలా, వండే వంటలు క్వాలిటీ గా ఉండాలని, పాఠశాలలో పిచ్చి మొక్కలు ఉంటే వెంటనే తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖఅధికారిడి.మాధవి, పీఎం షేక్, ప్రధానోపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## "ఆర్ఎస్కే ఆపన్నహస్తం" ఆధ్వర్యంలో 9వ ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరం ప్రారంభం



**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :** "ఆర్ఎస్కే ఆపన్నహస్తం" స్వచ్ఛంద సంస్థ ద్వారా నిర్వహించబడుతున్న ఉచిత కుట్టుమిషన్ శిక్షణ శిబిరాల్లో భాగంగా సోమవారం కల్వచర్ల గ్రామంలోని మారుతినగర్‌లో 9వ మహిళా బ్యాచ్ ను రేండ్ల శారద కుమారస్వామి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్.ప్రసన్నకుమారి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ు "ఆర్ఎస్కే ఆపన్నహస్తం సంస్థ మహిళల ఆర్థిక స్వావలంబన కోసం చేస్తున్న ఈ సేవా కార్యక్రమం అభినందనీయం" అని పేర్కొన్నారు. అలాగే, వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక వ్యాధులను నివారించవచ్చని మహిళలకు సూచనలు ఇచ్చారు. ఆరోగ్య సంబంధిత ఏ సమస్యైనా తాను ఎప్పుడూ అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళలు భారీగా హాజరై శిక్షణలో భాగస్వాములయ్యారు. శారద కుమారస్వామి చేస్తున్న ఈ ప్రయత్నం గ్రామీణ మహిళల్లో నైపుణ్యం పెంపుతో పాటు స్వయం ఉపాధికి మార్గం చూపుతున్నదని మహిళలు ఆశాభావం వ్యక్తం చేశారు.

## వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక

**...జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గోదావరిఖని జనరల్ ఆసుపత్రి మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,(ప్రజాజ్యోతి), జూన్-30:-** వైద్య కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై నివేదిక పూర్తి చేశామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గోదావరిఖని జనరల్ ఆసుపత్రి , వైద్య కళాశాలను వైద్య సంచాలకులు శివరాం ప్రసాద్, టీఎస్ఎంఐడీసీ ఈఈ విశ్వ ప్రసాద్ తో కలిసి హాస్పిటల్ మరియు వైద్య కళాశాలను పరిశీలించి అనంతరం కళాశాలలో నిర్వహించిన జిజిహెచ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, వైద్య కళాశాల, టీచింగ్ ఆసుపత్రులలో మౌలిక వసతుల , ఫ్యాకల్టీ వివరాల పై రాష్ట్ర ప్రభుత్వం నివేదిక తయారు చేసేందుకు ప్రత్యేక కమిటీ రూపొందించిందని అన్నారు. జాతీయ వైద్య కౌన్సిల్ నియమించిన రాష్ట్ర వైద్య బృందం పర్యటించి నివేదిక తయారు చేసిందని అన్నారు. ఈ సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హిమబిందు సింగ్ కమిటీ సభ్యులు, డాక్టర్ రాజు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రామగిరి ఎస్ఐ శ్రీనివాస్‌కు ఐఎన్టియుసి నేతల సన్మానం



**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**రామగిరి మండలానికి ఇటీవలే బాధ్యతలు స్వీకరించిన నూతన ఎస్ఐ టి. శ్రీనివాస్‌ను ఐఎన్టియుసి నాయకులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ కోట రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఎస్ఐ శ్రీనివాస్‌కు శాలువా కప్పి ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి కేంద్ర కార్యదర్శి ఎల్లంకి రామారావు, రెసిడెన్షియల్ కమిటీ సభ్యుడు బుద్దే సదానందం, మాజీ ఎంపీటీసీ కొప్పుల గణపతి పాల్గొన్నారు.

# పదవి విరమణ పొందిన టైపిస్టు మసూద్.

**..జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్**

**టైపిస్టు మసూద్ కు ఘన సన్మానం**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ 30:**
జిల్లా పౌర సంబంధాల అధికారి కార్యాలయంలో టైపిస్టు గా పని చేస్తున్న ఎం.డి మసూద్ నేడు సోమవారం 61 సంవత్సరాల వయస్సు నిండిన నేపథ్యంలో పదవి విరమణ పొందారని జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ తెలిపారు.సోమవారం జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని డి.పి.ఆర్.ఓ కార్యాలయంలో పదవి విరమణ పొందుతున్న టైపిస్టు మసూద్ కు ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు .ఈ సందర్భంగా జిల్లా ఇంఛార్జి పౌర సంబంధాల అధికారి బి.జగన్ మాట్లాడుతూ, గత 29 సంవత్సరాలుగా పెద్దపల్లి జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖలో ఎం.డి. మసూద్ తన సేవలను నిర్విరామంగా అందించి నేడు పదవి విరమణ పోందుతున్నారని తెలిపారు. పదవి విరమణ జీవితంలో చాలా కీలకమైన ఘట్టమని అన్నారు. 29 సంవత్సరాల పాటు ప్రభుత్వ రంగంలో సేవలు అందించడం చాలా గొప్ప విషయం అని అన్నారు. జీవితంలో ఒక ముఖ్యమైన భాగం ముగిసి, మరో అంకానికి ప్రారంభం అవుతుందని అన్నారు. ప్రజలకు వివిధ దశలలో దశాబ్దాల పాటు సేవలు అందించిన ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు భగవంతుని ఆశీస్సులు ఉండాలని, మిగిలిన జీవితం ప్రశాంతంగా గడవాలని కోరుకుంటున్నట్లు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ తెలిపారు. దశాబ్దాల కాలంగా ప్రజలకు సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న ఎం.డి. మసూద్, వారి కుటుంబ సభ్యులకు ఇంచార్జి డి.పి.ఆర్.ఓ కృతజ్ఞతలు తెలియజేశారు. పదవి విరమణ పోందుతున్న ఎం.డి. మసూద్ మాట్లాడుతూ, టైపిస్ట్ గా పౌరసంబంధాల అధికారి కార్యాలయంలో సేవలు అందించడంలో తనకు సహకరించిన అధికారులకు, సిబ్బంది, పాత్రికేయులకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం పదవి విరమణ పొందిన టైపిస్టు ఎం.డి. మసూద్ కు పౌరసంబంధాల అధికారి కార్యాలయ సిబ్బంది, బంధుమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి.పిఆర్.ఓ స్టాఫ్ , బంధు మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలి

**.... జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు**

**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ -30:**
ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ కోసం జూలై 8 లోపు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి పి. వేణు గోపాల రావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఇంటర్మీడియట్ ఆపై చదివి అర్ధాంతరంగా చదువు మానేసిన నిరుద్యోగ యువతుల కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు ఫ్యాషన్ డిజైనింగ్ కోర్స్ నిర్వహిస్తున్నామని, ఎన్టిపిసి జ్యోతి నగర్ లోని విక్టరీ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైన్ నందు ఆరు నెలల పాటు కోర్సు ఉంటుందని, దీనికి శిక్షణ ఫీజు ప్రభుత్వమే చెల్లిస్తుందని కలెక్టర్ తెలిపారు.శిక్షణార్థులు తప్పకుండా ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్సిటీ నందు అడ్మిషన్ పొందాలని, అడ్మిషన్ పరీక్ష ఫీజు అభ్యర్థుల స్వయంగా చెల్లించాలని, ఆసక్తిగల అభ్యర్థులు జూలై 8లోగా జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయం రూమ్ నెంబర్ 114 నందు దరఖాస్తుసమర్పించాలని,జిల్లావెబ్సైట్ %జూవసఋుజూఖశ్రీశ్రీఙ్.వశ్రీఖఅ-స్త్రుఋఝ.స్త్రశీజ.అఅ% నందు దరఖాస్తు ఫారం అందుబాటులో ఉంటుందనిజిల్లా సంక్షేమ అధికారి ఆప్ ప్రకటనలో పేర్కొన్నారు.

# యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన

**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**-నిరుపేదలైన అర్హులకు సంక్షేమ పథకాల అమలు**

**-ధర్మారం మండలంలో యాదవ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి చర్యలు**

**-ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు,**

**-విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజా జ్యోతి), జూన్ -30:**
యాదవ సోదరులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పాలన సాగిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. సోమవారం ధర్మారం మండలంలోని బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో మరణించిన గొర్రెలకు నష్టపరిహారం చెల్లింపు, విద్యుత్ రంగంలో పలు వంటి అభివృద్ధి పనులకు రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్షతో కలిసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రివర్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ, బొమ్మరెడ్డిపల్లి, చామనపల్లి గ్రామాల్లో యాదవ సోదరులను ఆదుకోవాలనే ఉద్దేశంతో మరణించిన మేకలు గొర్రెలకు నష్టపరిహారం కింద రాష్ట్ర ప్రభుత్వం తరపున 8 లక్షల 70 వేల రూపాయల పరిహారం పంపిణీ చేస్తున్నామని అన్నారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు విపత్కర సమయంలో ఆదుకునేందుకు పరిహారం త్వరగా మంజూరు చేసిన కలెక్టర్ కు మంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ధర్మారం మండలంలో యాదవ సోదరులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ ఏర్పాటుకు కృషి చేస్తానని అన్నారు. యాదవ కుర్మా గౌడ మున్నూరు కాపు సోదరులకు కమ్యూనిటీ బోనాల నిర్మాణానికి అవసరమైన నిధులను నియోజకవర్గ నిధుల నుంచి కేటాయిస్తామని అన్నారు. కమ్యూనిటీ భవన నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేయాలని మంత్రి తెలిపారు. ధర్మారం మండలంలో నూతనంగా ఐటిఐ కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ధర్మారం మండల ప్రజల ఆశీర్వాదంతో నేడు క్యాబినెట్ మంత్రి స్థాయికి ఎదిగానని అన్నారు.పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని, అర్హులైన నిరుపేదలకు సొంతింటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మేడారం గ్రామంలో లూజ్ వైర్ బిగింపు వంటి వివిధ విద్యుత్ శాఖ పరిధిలో 14 లక్షలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, ఇతర అభివృద్ధి పనులను కోటి



30 లక్షల రూపాయలతో పూర్తి చేశామని అన్నారు. పేదలకు రేషన్ కార్డు సరఫరా ఇందిరమ్మ ఇండ్లు ఇతర సంక్షేమ పథకాల అమలు విషయంలో ప్రత్యేక చర్య తీసుకుంటామని అన్నారు. దేశంలో మరెక్కడా 18 నెలల కాలంలో ఇటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయలేదని, 9 రోజులలో 9 వేల కోట్ల రూపాయల రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులు జమ చేసామని, పేదలకు రేషన్ కార్డుల, సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని , రైతు రుణమాఫీ జరిగిందని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, 15 రోజుల క్రితం చామనపల్లి గ్రామంలో 52 గొర్రెలు విద్యుత్ షాక్ తో , 20 రోజుల క్రితం బొమ్మ రెడ్డి పల్లి గ్రామంలో 100 గొర్రెలు అనారోగ్యంతో మరణించగా మంత్రి సంబంధిత పాడి రైతులను ఓదార్చి ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని హామీ ఇచ్చారని , మంత్రి ఆదేశాల మేరకు చామనపల్లి గ్రామంలో 9 మంది లబ్ధిదారులకు 3.64 లక్షల రూపాయల, బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో 5 మంది లబ్ధిదారులకు 5.1 లక్షల పరిహారం నేడు పంపిణీ చేస్తున్నామని అన్నారు.చామనపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు ఒక పేద కుటుంబం ఇండ్లు కాలి పోయిన సంఘటన మంత్రి దృష్టికి రాగా వెంటనే వారికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు చేయడం జరిగిందని అన్నారు. ధర్మారం మండలంలో 600 మాది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని అన్నారు. నంది మేడారం గ్రామంలో లూజ్ విద్యుత్ వైర్లు, ట్రాన్స్ ఫార్మర్ సమస్యలు , ఇంటి పైన హ్యాంగింగ్ విద్యుత్ తొలగింపు వంటి అభివృద్ధి పనులను 14 లక్షల రూపాయలతో చేపట్టామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, రెవెన్యూ డివిజన్ అధికారి బి .గంగయ్య , ధర్మారం తహసిల్దార్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఐఎన్టీయూసీ ఆధిపత్యానికి సవాల్ గా మారుతున్న ఏఐటీయూసీ

**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**
ఆర్జీ%-%3 ఏరియాలో కార్మిక యూనియన్ రాజకీయాల్లో ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల ఆర్జీ%-%3 ఏఐటీయూసీ బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ బండారి క్రాంతి కిరణ్ ఆధ్వర్యంలో ఏఎల్పీ గని కార్మికులు పెద్ద ఎత్తున ఏఐటీయూసీ లోకి చేరికవుతున్నారు. తాజాగా సోమవారం ఏఎల్పి లో నిర్వహించిన గేట్ మీటింగ్లో పాల్గొన్న ఏఐటీయూసీ అధ్యక్షుడు సీతారామయ్య సమ్మక్షంలో పెద్ద ఎత్తున హెచ్ఎంఎస్ నుండి ఏఐటీయూసీ లోకి యువ కార్మికులు చేరికవగా వారికి కండువా కప్పి యూనియాన్ లోకి డిప్యూటీ జనరల్ సెక్రటరీ వై.వి.రావు, సెంట్రల్ సెక్రటరీ జూపాక రామచందర్, బ్రాంచ్ సెక్రటరీ ఎం.ఆర్.సి.రెడ్డిలు ఆహ్వానించారు. కాగ ఇటీవల కాలంలో ఆర్జీ%-%3 ఏరియాలో అనేక యూనియన్లకు చెందిన కార్మికులు భారీ సంఖ్యలో ఏఐటీయూసీకి చేరడం గమనార్హం. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికీ, జిల్లాలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ, ఈ ఏరియాలో కాంగ్రెస్ అనుబంధ సంస్థ అయిన ఐఎన్టీయూసీ ప్రాతినిధ్య సంఘంగా గెలిచినప్పటికీ కార్మికులు ప్రత్యామ్నాయంగా ఏఐటీయూసీ వైపు



మొగ్గుచూపడం విశ్లేషకుల దృష్టిని ఆకర్షిస్తోంది. ఈ పరిణామాలు స్థానికంగా ఐఎన్టీయూసీ అధిపత్యానికి ఎదురుదెబ్బగా, నాయకత్వం పట్టు నెమ్మదిగా తొలగిపోతోందనే సింగరేణి కార్మికుల అభిప్రాయాలకు బలాన్ని చేకూరుస్తున్నాయి. కార్మిక వర్గం మద్దతు మారుతున్న దిశగా జరుగుతున్న ఈ కదలికలు, రాబోయే కాలంలో కార్మిక సంఘ రాజకీయాల్లో కీలక మలుపులకు దారి తీసే అవకాశం కనిపిస్తోందనీ పలువురు కార్మికులు తమ భావాన్ని వ్యక్తం చేస్తున్నారు.

## ముత్తారం ఎంపీఓ సుదాటి గోవర్ధన్ సన్మానించిన

**మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి తో పాటు పాలువురు**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 30:**
ముత్తారం మండల పరిషత్ ఎంపిఓ గా పనిచేసే పదవి విరమణ పొందుతున్న సుధాటి గోవర్ధన్ ను మాజీ ఎంపీపీ కోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్య తో పాటు మాజీ సర్పంచులు మాదాసి సతీష్ ఆరెల్లి సుజాత రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోల్సాని సునీల్ రావు జ్ఞాపిక శాల్వా పూలమాలలతో ఘనంగా సోమవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో సత్కరించారు.

## విద్యార్థులను ఉత్త మ పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయు లే

**మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్**

**మాజీ జెడ్పిటిసి లంక సదయ్య**



**కాల్వ శ్రీరాంపూర్ ప్రజా జ్యోతి జూన్ 30:**
విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పి బావి భారత పౌరులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులు లేనని మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ మాజీ జెడ్పిటిసి లంక సదయ్యలు అన్నారు కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని మల్యాల గ్రామంలో గల పాఠశాల హాలో ప్రధానోపాధ్యాయురాలుగా పని చే సిపదవి విరమణ పొందిన దివిటి సత్యలక్ష్మి నీ సోమవారం రోజున ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె చేసిన సేవలను కొనియాడుతూ శాలువా పూలమాలలతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సిరిమల్ల మహే సుసర్పంచులు మాదాసి సతీష్ ఆరెల్లి సుజాత రమేష్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పోల్సాని సునీల్ రావు ఉపాధ్యాయ బృందం గ్రామస్తులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కల్వచర్లలో ప్రధానోపాధ్యాయుడు శోభన్ రావుకు ఘన సన్మానం



**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**
రామగిరి మండలంలోని కల్వచర్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడిగా పనిచేసిన తూము శోభన్ రావు పదవి విరమణ సందర్భంగా సోమవారం పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉపాధ్యాయుడు శోభన్ రావును గ్రామస్థులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు శాలువాలు కప్పి, పూలమాలలతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కొమురయ్య, మాజీ సర్పంచ్ గంట పద్మ, మాజీ జెడ్పీటీసీ వెంకటరమణారెడ్డి, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, ఉపసర్పంచ్ కనకయ్య పాల్గొన్నారు. విద్యార్థులు ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగంగా మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్ మెరుగుదలకు ఆయన చేసిన కృషి అందరి మన్ననలు పొందింది.

## ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులను ఘనంగా సన్మానించిన పోలీస్ కమీషనర్

**శేష జీవితం కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలి**

**: పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి,( ప్రజాజ్యోతి) జూన్ 30:**
రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో సుధీర్ఘకాలంగా విధులు నిర్వహించి నేడు ఉద్యోగవిరమణ పొందిన పోలీస్ అధికారులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఘనంగా సత్కరించారు. పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఉద్యోగ విరమణ పొందిన పోలీస్ అధికారులు ఎస్.ఐ కె. వెంకటేశ్వర్ రావు, ఎన్ చంద్రశేఖర్, ఎం. అంజయ్య ఆర్ఐ లను పోలీస్ కమిషనర్ పూలమాల వేసి శాలువాతో ఘనంగా సత్కరించడంతో పాటు, వారికి జ్ఞాపికలను అందజేసారు. ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... సుదీర్ఘ కాలం క్లిష్టమైన పరిస్థితుల్లో సమర్థవంతంగా విధులు నిర్వహించి ప్రస్తుతం పదవీవిరమణ చేస్తున్న పోలీస్ అధికారులు వారి పదవీ సమయంలో ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కోవడంతో పాటు, కొన్ని సమయాల్లో శాంతి భద్రతల పరిరక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా విధులు నిర్వహించి వీరు భవిష్యత్తు తరం పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తారని, ఉద్యోగవిరమణ చేసిన పోలీసు అధికారులు తమ ఆరోగ్యం కోసం నిరంతరం యోగ లేదా వ్యాయామాన్ని కొనసాగించడంతో పాటు, వారి కుటుంబ సభ్యులతో సమయాన్ని కేటాయించాలని శేష జీవితం కుటుంబ సభ్యులు పిల్లలతో హాయిగా ఆనందోత్సవాలతో జీవితం గడపాలని పోలీస్ కమిషనర్ తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అడిషనల్ డీసీపీ సి. రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సిసి ఆర్ బి ఇన్స్పెక్టర్ సతీష్, ఆర్ఐ లు దామోదర్, మల్లేశం, వామన మూర్తి, శ్రీనివాస్, రామగుండం పోలీస్ కమీషనరేట్ పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు బోర్లకుంట పోచ లింగం పాటు పదవీవిరమణ పొందిన పోలీస్ అధికారుల కుటుంబ సభ్యులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చిరంజీవి జన్మదినమున పూనకాల లోడింగ్ చిత్రం ఆడియో విడుదల

**-శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న పూనకాల లోడింగ్ చిత్రం**

**చిగురుమామిడి, జూన్ 30, (ప్రజాజ్యోతి):**
శోభన క్రియేషన్ పతాకంపై రూపుదిద్దుకుంటున్న పూనకాల లోడింగ్ చిత్రం ఉమ్మడి కరీంనగర్ జిల్లా హుస్నాబాద్ తో పాటు చిగురుమామిడి మండలం సుందరగిరి, నవాబుపేట, కోహెడ మండలంలో రామచంద్రపూర్, బెజ్జంకి మండలంలో ని గాగిలాపూర్ గ్రామంలో గత మూడు రోజులుగా పూనకాల లోడింగ్ చిత్రం షూటింగ్ సన్నివేశాలను తిరగవేగంగా జరుగుతుంది ఆగస్టు 22వ తేదీ మెగాస్టార్ చిరంజీవి జన్మదినాన్ని పురస్కరించుకొని పూనకాల లోడింగ్ చిత్రం లోని పాటలను ఆడియో ద్వారా విడుదల చేయనున్నట్లు పూనకాల లోడింగ్ సినిమా దర్శకులు బివి అంజన్న ప్రసాద్ సోమవారం పాత్రికేయులకు తెలియజేశారు ఈ చిత్రంలోని కీలక సన్నివేశాలను ప్రధాన నటీనటులు బొలుమల్ల రాజమౌళి, సుద్దాల చంద్రయ్య, అశ్విన్ పీతాంబరం, సుంకే సుధాకర్ లపై చిత్రీకరించారు ఈ చిత్ర నిర్మాత సుద్దాల చంద్రయ్య ఎక్కడ రాజీ పడకుండా ఈ చిత్రాన్ని పూర్తి చేయుటకు సిద్ధంగా ఉన్నానని చెప్పారు. ఈచిత్రంలోని తారాగణం .ఆకుల రాజు పటేల్. సుద్దాల చంద్రయ్య. సీతామహాలక్ష్మి. గూడూరు శ్రీనివాస్. శ్రీలత. హర్షవర్ధన్. నిహారిక. అశ్విన్ పితాంబరం. జాను. బొలుమల్ల రాజమౌళి. సుంకే సుధాకర్. బేబీ వేదశ్రీ, శ్రీ శాణవి తదితరులు నటి న్నున్నారు. సాంకేతిక నిపుణులు. డైరెక్టర్ ఆఫ్ ఫోటోగ్రఫీ. మహంకాళి



ఆంజనేయులు. కెమెరా . సిద్ధార్థ ప్రసాద్ .మేకప్. రఘు తేజ. సంగీతం.ఎల్ శంకర్. ఫైట్స్. అవినాష్. బీవీ అంజనీ ప్రసాద్నిర్మాత. సుద్దాల చంద్రయ్య. సహ నిర్మాతలు. గూడూరి శ్రీనివాస్. ఆకుల రాజు పటేల్. రచన .దర్శకత్వం.బీవీ అంజనీ ప్రసాద్

## ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి

**.... అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి జిల్లా ప్రతినిధి ,(ప్రజాజ్యోతి), జూన్ 30:**
ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం పెద్ద బొంకూరు గ్రామానికి చెందిన రమేష్ తనకు గ్రామ శివారు లో మొత్తం 2 ఎకరాల వ్యవసాయ భూమి ఉందని, దీనికి పట్టా పుస్తకం సైతం ఉందని, రైతు బంధు పథకం అమలు కావడం లేదని, తనకు రైతు బంధు అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా వ్యవసాయ అధికారిక రాస్తూ పరిశీలించి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం మండలం కుందనపల్లి గ్రామానికి చెందిన వేల్పుల అనూష తమకు అర్హతలు ఉన్నప్పటికీ గృహ జ్యోతి పథకం అమలు కావడంలేదని, గృహ జ్యోతి పథకం అమలు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా ఎస్ఈ విద్యుత్ శాఖ అధికారిక రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు.పెద్దపెల్లి పట్టణంలోని తాజ్ కాలనీ రోడ్డు కు చెందిన అస్మిత్ జహన్ తనకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీడీ హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలపై ఓసి-2 పీఓ కు టీబీజీకేఎస్ నాయకుల వినతి

**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**
ఓసీ-2 ప్రాజెక్టులో పని చేస్తున్న మహిళా కార్మికుల సమస్యలపై తక్షణ చర్యలు తీసుకోవాలంటూ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ కు తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఉపాధ్యక్షులు నాగెల్లి సాంబయ్య, పిట్ సెక్రటరీ వేముల రవిశంకర్ లు సోమవారం వినతిపత్రం అందజేశారు. 240 మంది మస్టర్స్ పూర్తి చేసిన మహిళా కార్మికులకు ప్లే డేలు కల్పించాలనీ, యాక్టింగ్ మస్టర్స్ అవకాశం ఇవ్వడం ద్వారా ఆర్థికంగా, ప్రమోషన్లలో వారికి అన్యాయం తలెత్తకుండా చూడాలనీ కోరారు. వర్క్‌షాప్‌లో పని చేసే మహిళల కోసం శౌచాలయాల ఏర్పాటు అవసరమని పేర్కొన్నారు. అలాగే పీఓ ఆఫీసు, మేనేజర్ ఆఫీసు, వెల్ఫేర్ సెక్షన్, సేఫ్టీ, స్టోర్స్‌లలో పనిచేస్తున్న సిబ్బందికి కనీసం 50 శాతం ప్లే డేలు ఇవ్వాలని, కార్యాలయాల్లో పని ఒత్తిడి తగ్గించేందుకు తగిన సిబ్బంది నియామకం చేయాలన్నారు. ఫర్నిచర్ లేక అనారోగ్య సమస్యలు ఎదురవుతున్న సిబ్బందికి కొత్త ఫర్నిచర్ కల్పించాలని కోరారు. స్టోర్స్‌లో పనిచేస్తున్న ఉద్యోగులకు నిత్యం 5 కిలోమీటర్లు నడవాల్సి వస్తుండటంతో అక్కడి చిన్న గేట్‌ను తెరిపించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, పీడబ్ల్యూడీ రోడ్డుమీద నుంచి ఓసీపీ2 టెంపుల్ వరకు బ్లాక్‌టాప్



రోడ్ వేయించాలని, వర్షాకాలం దృష్ట్యా తాత్కాలికంగా స్టోన్ చిప్స్ వేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంతేగాక, ప్రాజెక్ట్ వద్ద అన్ని బస్సులు ఆగేలా రిక్వెస్ట్ బస్ స్టాప్ ఏర్పాటు చేయాలని కోరారు. ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటరమణ సమస్యలపై సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరగా పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవ.శ్రీనివాస్, చిప్ప.సురేష్, కుమ్మరికుంట.వెంకటేష్, గండి.శ్రీనివాస్, గాండ్ల.సతీష్, పిడుగు.సురేష్, గూడ సంతోష్, బర్ల.సుధాకర్, దూళికంటి.రాఘువరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పదోన్నతిపై బదిలీ అయ్యే శ్రీనివాసులుకు ఆత్మీయ సన్మానం

**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**
సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ రామగుండం-3 (ఆర్.జీ-3) ఏరియాలో ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ విభాగాధిపతిగా విధులు నిర్వహించిన పోకూరి శ్రీనివాసులు పదోన్నతిపై కార్పొరేట్ కార్యాలయానికి బదిలీ అయిన సందర్భంగా సోమవారం జి.యం. కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమానికి ఆర్జీహ3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు అధ్యక్షత వహించగా, ఏరియాలోని వివిధ గనులు, విభాగాల అధిపతులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రీనివాసులు గత ఆరు సంవత్సరాలుగా రామగుండం-3లో విధేయతతో, అంకితభావంతో తన సేవల్ని అందించారని జి.యం ప్రశంసించారు. ఆయన కృషి ఫలితంగా ఇప్పుడు కార్పొరేట్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఇంటర్నల్ ఆడిట్ విభాగానికి



అధిపతిగా పదోన్నతిని పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ వై.వి.శేఖరబాబు, ఎస్వోటు జీఎం బండి.సత్యనారాయణ, ప్రాజెక్ట్ ఆఫీసర్లు జె.రాజశేఖర్, ప్రవీణ్.వి.ఫాంటింగ్, విభాగాధిపతులు కాశీ.విశ్వేశ్వరరావు, చంద్రశేఖర్, బి.వి.సత్యనారాయణ, రాజారెడ్డి, సుదర్శనం, రాజేంద్ర కుమార్, జనార్దన రెడ్డి, ఐలయ్య, నాగేశ్వరరావు, రాజేశ్వరి తదితర అధికారులు పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ - ప్రజావాణి కి వచ్చిన ఫిర్యాదులు 37**

**- ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇచ్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించి వెంటవెంటనే పరిష్కరించాలి**




**జగిత్యాల, జూన్30, ప్రజాజ్యోతి:**
జగిత్యాల జిల్లాలో సోమవారం రోజున సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి పిర్యాదులు, వినతులను జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ స్వయంగా స్వీకరించారు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోరుతూ జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి వస్తారని, అధికారులు వారి శాఖల వారిగా స్వీకరించిన ఫిర్యాదులపై సానుకూలంగా వ్యవహరించడంతో పాటు సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కాగా ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం 37 పిర్యాదులు, వినతులు వచ్చాయని, వాటిని వెంటనే సంబంధిత అధికారులను పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లత, జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, కోరుట్ల ఆర్డీఓ జివాకర్ రెడ్డి, మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్ వివిధ జిల్లా అధికారులు, తహసీల్దర్లు, కలెక్టరేట్ పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణరాష్ట్ర స్థాయి బోనాల కవితల పోటీలు...

**జగిత్యాల టౌన్,జూన్30, ప్రజాజ్యోతి:**
తెలంగాణ సంస్కృతి, సంప్రదాయమైన బోనాల ఉత్సావాల సందర్భంగా కళాశ్రీ ఈశ్వరమ్మ సాహిత్య పీఠం జగిత్యాల వారి ఆధ్వర్యంలో బోనాల ఉత్సావాలను పురస్కరించుకుని తెలంగాణ రాష్ట్ర స్థాయి బోనాల కవితల పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశ్రీ అధినేత గుండేటి రాజు, అయిత అనిత, మద్దెల సరోజన, లక్కారాజు శ్రీలక్ష్మి, కటుకం కవిత తెలిపారు. బోనాల విశిష్టతను తెలుపుతూ 25బి30 పంక్తుల కవిత లను8985348424, 9789728413 ఈ నంబర్లకు సంప్రదించి వాట్సప్ ద్వారా పంపాల్సిందిగా కోరారు, జులై 5 వతేది లోగా పంపవలసిందిగా తెలిపారు

## బోయినపేట-గంగాపురి వద్ద హై లెవెల్ బ్రిడ్జి స్థలాన్ని పరిశీలించిన అధికారులు



**రామగిరి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**
మంథని పట్టణ అభివృద్ధి పనులపై శనివారం జరిగిన సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ.శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు బోయినపేట%-%గంగాపురి మధ్య బొక్కల వాగుపై నిర్మించనున్న హై లెవెల్ బ్రిడ్జి స్థలాన్ని అధికారులు సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐ.బి.ఇ.ఇ బలరామయ్య మాట్లాడుతూ, గతంలో ఈ బ్రిడ్జిని కూచిరాజ్ పల్లి వద్ద ప్రతిపాదించినప్పటికీ, ప్రస్తుతం ఆర్ అండ్ బి శాఖ ఆధ్వర్యంలో 9.6 కిలోమీటర్ల శ్రీపాద బైపాస్ ఫోర్‌లేన్ రహదారి రూ.160 కోట్ల వ్యయంతో నిర్మాణంలో ఉండటంతో, స్థానికుల సూచన మేరకు బ్రిడ్జి స్థలాన్ని మార్చాలని మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారని తెలిపారు. దీంతో తాజా స్థలాన్ని అధికార బృందంతో కలిసి పరిశీలించినట్లు తెలిపారు. ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో ఎఇఇ నిఖిల్, ఇతర అధికారులు, కాంగ్రెస్ నాయకులు శశిభూషణ్ కాచె, పోలు శివ, ఉప్పట్ల శ్రీనివాస్, నక్క శంకర్, ఎం. సురేందర్ రెడ్డి, గుండ రాజు, పర్శవేన మోహన్, కిరణ్, నడిపి రాజు, తీగల సమయ్య, అట్టెం రాజు, పోలు కృష్ణ, బయ్యా లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం తనిఖీ

**కొడిమ్యాల,జూన్ 30,(ప్రజాజ్యోతి):**



మండలం తుర్కాశీనగర్ ప్రాథమిక పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని గిర్దవార్ కరుణాకర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చేపట్టిన తనిఖీలో మెనూ ప్రకారం మధ్యాహ్న భోజన అమలు తీరును పరిశీలించి,విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని సూచించారు.

## తుర్కాశీనగర్‌లో పౌర హక్కుల దినోత్సవం

**కొడిమ్యాల,జూన్ 30,(ప్రజాజ్యోతి):**



మండలం తుర్కాశీనగర్ లో సోమవారం అధికారులు పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆర్ఐ కరుణాకర్ పౌరహక్కులపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఎం రవి తదితరులు పాల్గొన్నారు.

## నూతన డిఈఈ సన్మానించిన 327 యూనియన్ సభ్యులు

**మెట్ పల్లి ప్రతినిధి,జూన్ 30, ప్రజాజ్యోతి :**




మెట్ పల్లి డివిజన్ విద్యుత్ శాఖ నూతన డిఈఈ గా పదవి బాధ్యతలు చేపట్టిన మధుసూదన్ ని జగిత్యాల జిల్లా 327 (ఐ యన్ టీ యూ సి) అధ్యక్షులు, 327 యూనియన్ ప్రధాన కార్యదర్శి రాంజీ నాయిక్ ఆధ్వర్యంలో మర్యాద పూర్వకముగా కలిసి సాల్వ తో ఘనంగా సన్మానించి మొక్క ఇచ్చి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ సందర్భంగా జగిత్యాల డివిజన్, మెట్పెల్లి డివిజన్ అధ్యక్ష వేణుగోపాలరెడ్డి, కార్యదర్శులు హరిప్రసాద్,జగిత్యాల అధ్యక్షులు శంకర్, కార్యదర్శులు రాజమల్లు , మరియు బాలు, ప్రకాష్ ,ప్రమోద్, ఈరిశెట్టి శంకర్,లక్ష్మణ్, వెంకటేష్,స్వామి శ్రీకాంత్, శ్రీనివాస్, విష్ణు, ఫ్రాంక్లిన్,ప్రశాంత్,తదితర ఉద్యోగ 327 సంఘ నాయకులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీ ఈ ఈ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి తన వృత్తి కర్తవ్యాన్ని అన్ని రకాల సురక్షిత భద్రత పద్ధతులు పాటిస్తూ నిర్వహించాలని, సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని చెప్పడం జరిగింది.

## గ్రీవెన్స్ డే - బాధితుల సమస్యల

# పరిష్కారానికి చర్యలు

**జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**



**జగిత్యాల, జూన్30,ప్రజాజ్యోతి:** జగిత్యాల జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా సోమవారం రోజున జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 11 మంది అర్జీదారులతో ఎస్పీస్వయంగా కలసి వారి సమస్యలను తెలుసుకున్నారు సంబంధిత అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి, ఫిర్యాదుల పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రీవెన్స్ డే లో వచ్చే ఫిర్యాదులను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించడంతో పాటు పెండింగులో లేకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## వివేకానంద మినీ స్టేడియంలో వాకర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

**జగిత్యాల టౌన్, జూన్30, ప్రజాజ్యోతి:**



జగిత్యాల పట్టణంలోని వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు సోమవారం రోజున ప్రమాణ స్వీకారం చేశారు ఈ కార్యక్రమంనకు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గోన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను నూతన కమిటీ శాలువాతో సత్కరించారుఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు టివి సూర్యం, వివేకానంద మినీ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు నేరెళ్ల వెంకన్న , ప్రధాన కార్యదర్శి మెరుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు తోడేటి లచ్చయ్య, సహాయ కార్యదర్శి మహేందర్ రావు, కోశాధికారి ఆనంతుల విటలయ్య డైరెక్టర్లు తోగిటి శ్రీనివాస్, బుర్ర చంద్రశేఖర్, చికోటి శ్రీనివాస్, చోటపెల్లి నారాయణ, జోగ మల్లేశం, ముస్కె శ్రీనివాస్, రైల్వే ట్రాక్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బొల్లారపు రాజయ్య,ధరూర్ క్యాంప్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాలలో కంప్యూటర్ డిజెన్ చేస్తున్న పెద్దపులి వేష దారుడు

**జగిత్యాల టౌన్, జూన్ 30, ప్రజాజ్యోతి**



జగిత్యాల పట్టణంలోని నటరాజ్ దియేటర్ సమీపంలో గల తేజ ఫ్లెక్స్,గిఫ్ట్ కార్నర్ లో మోహర్రం సందర్భంగా పులి వేషాదారుడు గ్రాఫిక్ సెంటర్ లోకి వెళ్లి కంప్యూటర్ ముందు కూర్చొని డిజెన్ చేస్తూ కూర్చున్నాడు ఇలా చేయడాన్ని చూసి ఆ ప్రాంత ప్రజలు విచ్చేసి వింతగా చూసి వెళుతున్నారు.

# డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి సమావేశం



**జగిత్యాల టౌన్, జూన్30,ప్రజాజ్యోతి:** జిల్లా షెడ్యూల్డు కులముల అభివృద్ధి శాఖ, జగిత్యాల వారి ఆధ్వర్యములో జిల్లా అదనపు కలెక్టర్ అధ్యక్షతన డిస్ట్రిక్ట్ లెవెల్ విజిలెన్స్ అండ్ మానిటరింట్ కమిటి మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశము నందు ఎస్.సి./ఎస్.టి. అట్రాసిటీ కేసులను జాప్యము లేకుండా త్వరగా పరిష్కరించి, బాదితులకు సత్వర న్యాయం అందించాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బి.ఎస్. లత సంబంధిత అధికారులను ఆదేశించినారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎస్.సి./ఎస్.టి. అట్రాసిటి కేసుల నమోదు, ఆయా కేసుల పరిష్కారానికి అధికారులు తీసుకున్న చర్యలు, బాధితులకు అందించవలసిన లబ్ధి పై కమిటీ సభ్యులు చర్చించినారు. ముఖ్యంగా జిల్లాలో ఎస్.సి/ ఎస్.టి. అట్రాసిటి కేసులు వివిధ స్థాయిలలో పెండింగ్లో ఉన్నాయని వాటి పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అట్రాసిటి బాధితులకు నిధులు మంజూరి చేస్తున్నాము కాని అదేస్థాయిలో కేసులు పెరుతున్నాయి, ఈ కేసులు పెరగకుండా అవగాహన సదస్సులు నిర్వహించినచో, కొంతవరకు కేసులు పెరగకుండా కట్టడి చేయవచ్చని తెలిగియజేసినారు. పెండింగులో ఉన్న అట్రాసిటి బాదిత కుటుంబాలకు మంజూరి చేయవలసిన రూ.2.00 కోట్లు నిధులు మంజూరి చేయాలని ప్రభుత్వమునకు లేఖ వ్రాయడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి బి. ఎ.స్, లత కమిటి సభ్యులకు తెలియజేసినారుకమిటి సభ్యులు ఎస్/ఎస్టీ లకు సంబందించిన భూములను వేరే ఇతర కులాలకు చెందినవారు కబ్జా చేయకుండా చూడాలని ఎస్సి/ఎస్టీ అట్రాసిటి కేసులను త్వరితంగా పరిష్కంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో జగిత్యాల శాసన సభ్యులు మాట్లాడుతూ ఈ జిల్లాలో బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ లలో ప్రవేశము కొరకు ఎస్సీ/ఎస్టీ లు పడుతున్న ఇబ్బందులు నా దృష్టికి వచ్చాయని, ఇట్టి విషయమై సంబంధిత మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో మాట్లాడడం జరిగిందని ఇట్టి సమస్య నాలుగు, ఐదు రోజులలోపరిష్కరి ంచబడుతుందని తెలియజేసినారు, ఇంకా ఏమైనా సమస్యలున్నచో తన దృష్టికి తెచ్చినచో పరిష్కరిస్తానని అలాగే సమాజంలో ఎస్సి/ఎస్టీ లను అందరు సమభావనతో చూడాలని తెలియజేసినారు ఈసమావేశములో జగిత్యాల అర్డిఓ కోరుట్ల ఆర్డిఓ మెట్ పల్లిఆర్డీవో, డిఎస్పీ లు జగిత్యాల, మెట్పల్లిలు , జిల్లా ఎస్.సి. అభివృద్ధి శాఖ అధికారి శ్రీ కె.రాజ్ కుమార్, అడిషనల్ పబ్లిక్ ప్రాసీక్యూటర్ కరీంనగర్ శ్రీ కె. రాములు డియం హెఛ్ ఓ జగిత్యాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎన్.సి. కార్పోరేషన్ డా. ఎస్. కిషోర్, ఎన్.సి./ఎస్.టి. అట్రాసిటి కమిటి సభ్యులు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అత్యవసర సమయంలో రక్తదానం

**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 30, ప్రజా జ్యోతి:**



మెట్ పల్లి పట్టణానికి చెందిన ముత్యాల తరభయ్ హైదరాబాద్ పట్టణంలోని బసవతారకం క్యాన్సర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా అత్యవసర చికిత్స నిమిత్తం ఓ పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ చెప్పడంతో పేషెంట్ వాళ్లకు హైదరాబాద్ లో ఎవరు తెలియక డోనర్ కోసం ప్రయత్నిస్తూ ఉండగా మెట్పల్లి పట్టణంలోని అరుణ్ హెయిర్ కటింగ్ నిర్వాహకుడు పగడల నవీన్ సమాచారం తెలుసుకొని మెట్పల్లి నుండి హైదరాబాద్ వరకు వెళ్లి రక్తం రక్తదానం చేయడం జరిగింది. అత్యవసర సమయంలో రక్తదానం చేసి ప్రాణధాతగా నిలిచిన పగడల నవీన్ని బ్లడ్బ్యాంక్ సిబ్బంది, యువజన సంఘాల సభ్యులు, పేషెంట్ బంధువులు, స్నేహితులు అభినందించారు.

## ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

**మెట్ పల్లి ప్రతినిధి, జూన్ 30, ప్రజా జ్యోతి:**



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాలమేరకు మెట్పల్లి పట్టణం లోని 3,6,13, 24 వ వార్డ్ లో ఇందిరమ్మ ఇల్లు నిర్మమానికి శంకుస్థాపన చేసిన మెట్ పల్లి పట్టన అధ్యక్షులు జెట్టి లింగం, యమ రాజయ్య, ఈ కార్యక్రమంలో మెట్పల్లి 6 వ వార్డు ఇంచార్జ్లు బుర్రా మహేందర్, యాలేష్, 13 వ వార్డ్ ఇన్ఛార్జ్ కోముల సంతోష్ రెడ్డి, 24 వ వార్డ్ ఇన్ఛార్జ్ అదుర్తి హరిత, నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ కు వినతి

**మల్యాల ,జూన్ 30,ప్రజాజ్యోతి:** రోడ్డు పనులు మొదలుపెట్టి అర్ధాంతరంగా ఆపారని రోడ్డు పనులు పూర్తి చేయాలని స్థానిక బిఆర్ఎస్ నాయకులు కలెక్టర్ కు సోమవారం ప్రజావాణిలో వినతి పత్రం అందజేశారు. మల్యాల బీసీ కాలనీ నుండి రెండు మండలాలను కలుపుతూ పెగడపల్లి వరకు గతంలో రోడ్డు వెడల్పు రెండు వరుసల రోడ్డు పనులు మొదలుపెట్టి అర్ధాంతరంగా ఆపడంతో వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయని కంకర వేసి ఉండడంతో వాహనాలు నియంత్రణ కోల్పోతున్నాయని వెంటనే పనులు ప్రారంభించి రోడ్డును పూర్తిచేయాలని కలెక్టర్ సత్యప్రసాద్ కు వినతిపత్రంలో కోరారు. సానుకూలంగా స్పందించిన కలెక్టర్ సంబంధించిన అధికారులకు పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగిందని బిఆర్ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగం శ్రీనివాస్, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, అల్లూరి నరసింహారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

## మున్సిపల్ కమిషనర్ ను సన్మానం నించిన కోరుట్ల మైనార్టీ రిపోర్టర్ వెల్ఫేర్ అసోసియేషన్

**కోరుట్ల జూన్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి**



నూతనంగా కోరుట్ల మున్సిపల్ కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన జి రవీందర్ ని కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కోరుట్ల మైనార్టీ రిపోర్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు అన్వర్ సిద్ధికి, ప్రధాన కార్యదర్శి మిర్జా ముక్రం బైగ్, ఎండీ ఇలియాజ్,ఎండీ సుజాయిత్ అలీ,ఎండీ బషీర్, ఎండీ అజర్ పాషా,ఎండీ జమిల్, అదనాన్, తదితరులు ఉన్నారు

## పిరి లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జువ్వాడి బ్రదర్స్




**కోరుట్ల జూన్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి**

మొహరం వేడుకల్లో భాగంగా సోమవారం కోరుట్ల పట్టణ అయిలాపూర్ దర్వాజా వద్ద భూమ్ సాయిలు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీరి లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ లో భారీగా చేరికలు...

## - పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి బ్రదర్స్




**కోరుట్ల జూన్ 30 ప్రజాజ్యోతి ప్రతినిధి**
కోరుట్ల పట్టణ గంగంపేట 17వ వార్డు మాజీ కౌన్సిలర్ జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు సోగ్రాబి, పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఏఆర్ అక్బర్ ల ఆద్వర్యంలో 17వ వార్డుకు చెందిన సుమారు 200 మంది యువకులు మహిళలు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు ల సమక్షంలో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై అలీమ్(అల్లు తౌసెండ్) యూత్ టీం సభ్యులకు పార్టీలో చేరగా వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన జువ్వాడి నర్సింగరావు జువ్వాడి కృష్ణారావు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని ప్రజల అభివృద్ధి సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ద్యేయం అన్నారు గత బిఆర్ఎస్ పార్టీ ప్రభుత్వం పది సంవత్సరాలు అధికారంలో ఉండి అర్హులైన లబ్ధిదారులకు ఒక్క రేషన్ కార్డులు కూడా మంజూరు చేయలేక పోయిందని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల వ్యవధిలోనే అర్హులైన లబ్ధిదారులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయడమే కాకుండా రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తున్నామన్నారు అలాగే అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పత్రాలు పంపిణీ చేయడం జరిగిందన్నారు వార్డు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్నారు జనరల్ నిధుల నుండి వార్డుల అభివృద్ధి కృషి చేస్తున్నామన్నారు కోరుట్ల లో మెట్ పల్లి లో హైడ్రా లేదన్నారు అర్హులైన లబ్ధిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామన్నారు హై మాస్ లైట్ మంజూరు చేస్తున్నట్లు జువ్వాడి నర్సింగరావు ప్రకటించారు ప్రజలకు ఏ సమస్య వచ్చిన తన వద్దకు వచ్చిన సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, ఉపాధ్యక్షుడు నయీమ్, రిజ్వాన్, ముబిన్,అబ్బు కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు





# జగిత్యాల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆషాఢ మాస గోరింటాకు సందడి





**జగిత్యాల్ టౌన్,జూన్ 30, :ప్రజాజ్యోతి**
జగిత్యాల పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలోఆషాఢ మాసం సందర్భంగా సోమవారం రోజున ఆర్యవైశ్య మహిళలు అందరూ కలసి పట్టణంలోని సంఘ భవనంలో ఆషాడ మెహందీ కార్యక్రమాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఆషాడ మాసం వచ్చిందంటే చాలు మహిళలకు చిన్న పెద్ద తేడా లేకుండా గోరింటాకు గుర్తుకువస్తుంది. ఆషాడం గడిచేలోగా ఏదో ఒక రోజున గోరింటాకు పెట్టుకొని తీరాలంటూ పెద్దలు చెపుతూ ఉంటారు. ఎందుకంటే జ్యేష్ట మాసంలో వర్షాలు కురవడం మొదలైన వర్షలు ఆషాడం నాటికి ఊపందుకుంటాయి ఎండాకాలం లోని వేడి నుండి తట్టుకొనడం కొరకు ఆషాఢమాసంలో గోరింటాకు పెట్టుకోవడం వలన వొంటిలో వుండే వేడి తగ్గతుంది అని వెనుకటి కాలం మనుషులు తెలిపారు ఇలా చేయడం మూల%శీ%గా వొంట్టి లోని వేడి తగ్గి శరీరాన్ని చల్ల బరుస్తుంది అని ఆర్య వైశ్య ఆడ పడుచులు ఒక్కచోట చేరి ఆరోగ్య రక్షణ నిమిత్తం పాత సంప్రదాయం ప్రకారం వివిధ రకాల డిజైన్ లలో మెహందీ చేతులకు పెట్టుకొని ఉత్సాహంగా సంబురాలు జరుపుకున్నారు తెలంగాణ ఆడపడుచులు ఎంతో ఇష్టంగా ఈ ఆషాఢ మాసం లో చేతులకు గోరింటాకు,మెహందీ పెట్టుకోవడం మన తెలంగాణ సంప్రదాయమని ,ఇది ఇలాగే ముందు తరాల వారు కూడా కొనసాగించాలని ఆర్యవైశ్య సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో వైశ్య సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు సన్మానం



**కొడిమ్యాల,జూన్ 30,(ప్రజాజ్యోతి):**
వివిధ ప్రభుత్వ శాఖల్లో పదవి విరమణ పొందిన ఉద్యోగులను సోమవారం మండల కేంద్రంలో ఘనంగా సన్మానించారు.పదవి విరమణ పొందిన వారిలో మండల పరిషత్ సూపరింటెండెంట్ సురేందర్,నమిలికొండ పంచాయితీ కార్యదర్శి రాంకిషన్ రావు,హెల్త్ అసిస్టెంట్ పులి లచ్చయ్య,జెడ్పి హైస్కూల్ ఆఫీస్ సబార్డినెట్ కృష్ణమోహన్ ఉన్నారు.ఈ సందర్భంగా వారు అందించిన సేవలను పలువురు కొనియాడారు.ఎంపీడీఓ స్వరూప,డిప్యూటీ డిఎంహెచ్ఓ డా.శ్రీనివాస్,మండల వైద్యాధికారులు నరేష్,పరమేశ్వరి, ప్యాక్స్ ఛైర్మెన్ రాజనర్సింగరావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు గడ్డం జీవన్ రెడ్డి, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణారావు,వివిధ గ్రామాల పంచాయితీ కార్యదర్శులు, అధికారులు,పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ జిల్లా ప్రతినిధి, జూన్ 30 (ప్రజాజ్యోతి) :**
పెంబర్తి మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల మహిళా డిగ్రీ కళాశాల అర్హులైన అభ్యర్థుల నుండి అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో ఖాళీగా ఉన్న కంప్యూటర్ సైన్స్ పోస్టుకు ఆసక్తిగల అభ్యర్థులు సంబంధిత పీజీ సబ్జెక్టులో 55 శాతం ఉత్తీర్ణత కలిగి ఉండాలని, బోధనలో అనుభవంతో పాటు యుజిసి నెట్ /సెట్/పిహెచ్ డి అర్హత గల అభ్యర్థులకు ప్రాధాన్యత ఇవ్వటం జరుగుతుందని, అర్హత కలిగిన అభ్యర్థులు వారి దరఖాస్తులు జులై 3వ తేదీ వరకు కళాశాలలో నేరుగా సమర్పించాలని ఆమె ఈ సందర్భంగా తెలియజేశారు. ఇతర వివరాలకు 7013310928, 9441255110ఈ నంబర్లను సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె. భాగ్యలక్ష్మి తెలిపారు.

## విద్యుత్ షాక్ తో దుక్కిటెద్దు మృతి

**ములుగు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి):**ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం మల్లయ్యపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన కన్నం సారయ్య అనే రైతుకు చెందిన రూ.70 వేలు విలువగల దుక్కిటెద్దు ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. బాధిత రైతు కథనం ప్రకారం.. ఉదయం తన ఎద్దులను మేతకు విడిచి పెట్టినట్లుగా తెలిపారు.మేత మేస్తున్న ఎద్దు పొలాల్లో ఉన్న ట్రాన్స్ పార్మర్ సపోర్ట్ వైర్ కు విద్యుత్ షాక్ రావడంతో ఎద్దు అక్కడికక్కడే మృతి చెందినట్లు రైతు కన్నం సారయ్య కన్నీటి పర్యంతం అయ్యాడు.ప్రభుత్వం, సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి తనను ఆర్థికంగా ఆదుకోవాలని వేడుకున్నాడు.

## ఖర్గే సభను ఘనవంతం చేయండి భువనగిరిలో సన్నాహక సమావేశం

**హనుమకొండ జిల్లా ప్రతినిధి: జూన్ 30, (ప్రజా జ్యోతి):**
జులై 4న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో నిర్వహించనున్న ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిస్తూ భువనగిరి జిల్లా కేంద్రంలో సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు అండెం సంజీవ్ రెడ్డి ఆధ్వర్యంలో టీపీసీసీ ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, భువనగిరి పార్లమెంట్ ఇంచార్జీలు కోటంరెడ్డి వినయ్ రెడ్డి, బొద్దిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నూతి సత్యనారాయణ గౌడ్, ఈ.వి. శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.